




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 25 ఆగస్టు 2025 | పేజీలు : 10



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సత్వర పరిష్కారానికే ప్రజా దర్బార్
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
- క్యాంపు కార్యాలయం లో ప్రజా దర్బార్ కు అపూర్వ స్పందన
- తరలివచ్చిన ప్రజలు.. ఓపిగ్గా సమస్యలు విన్న ఎమ్మెల్యే

# రాయికోడ్ మండలంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

మండలంలోని ఇందూర్ గ్రామం లో ఉన్న శ్రీ సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లికార్జున స్వామి వారి జన్మదినం సందర్బంగా నిర్వహించిన పాదపూజ, తులాభారం మరియు డోలారోహణం కార్యక్రమం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మహాత్మా బసవేశ్వరుడు బోధించిన బోధనలు అందరికి ఆదర్శమన్నారు .గురుతత్వం , మానవత్వం , దయాగుణాన్ని , కష్టించే తత్వాన్ని నేటి సమాజం పెంపొందించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపునిచ్చారు.










# అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

- విలాసవంతమైన ఫామ్ హౌస్, బిల్డింగ్ నిర్మాణం.
- 3 నోటీసులు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి.
- నిర్లక్ష్యంగా ఉన్న భూ యజమానులు.

# మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలి నవోదయ సిద్దు

ఉస్మానియా యూనివర్సిటీలో విశిష్ట అతిథుల సమక్షంలో సెమినార్ నిర్వహణ




**జహీరాబాద్, ఆగస్ట్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** ఇండియన్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోని మెక్స్టర్ ఆడిటోరియంలో తొలి నేషనల్ సెమిస్టర్ సెమినార్‌ను తెలంగాణ స్టేట్ చైర్మన్ నవోదయ సిద్దు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎస్సీ–ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ఫార్మర్ లా డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, (సీబీఐటీ), క్రాంతి కిరణ్ (జేఎన్టీయూహెచ్), స్టైలాబ్ బాబు (కెవిపిఎస్), నేషనల్ ఉమెన్ రైట్స్ చైర్మన్ లయన్ అడ్వకేట్ పురం ప్రదీప్ కుమార్ తదితరులు హాజరై సరస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మన్ నవోదయ సిద్దు మాట్లాడుతూ..ప్రతి పౌరుడు రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో భాగస్వామిగా ఉండాలి. మానవ హక్కుల పై అవగాహన పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం, అని పేర్కొన్నారు. కౌన్సిల్ విధివిధానాలు, దిశా నిర్దేశాలు, భవిష్యత్ ప్రణాళికలపై తన దృక్పథాన్ని వివరించారు. అతిథులంతా ఉమెన్ రైట్స్ కౌన్సిల్ చేస్తున్న సేవా కార్యక్రమా లను ప్రశంసిస్తూ, భవిష్యత్ యత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన జిల్లా మండలాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# శుభ్రత ఫుట్బాల్ కప్పుకు తరలి వెళ్లిన బాలుర ఫుట్బాల్ టీం




తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు రామాయంపేట బాలుర పాఠశాల ఫుట్బాల్ టీం,,, క్రీడా విద్యార్థులకు టీ షర్టు పంపిణీ చేసిన ఎజిఎఫ్ సెక్రెటరీ నాగరాజు,,,, ఎంత కష్టమైనా ఫుట్బాల్ నువ్వు ముందుకు తీసుకు వెళ్తాం ఎజిఎఫ్ సెక్రటరీ నాగరాజు ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 24 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రణాళిక మరియు అభివృద్ధి కోసం రాష్ట్రస్థాయిలో శుభ్రతతో బెన్ఫ్లీ ఫుట్బాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ఫుట్బాల్ పోటీలు గవర్నమెంట్ లో పాల్గొని అవకాశం రావడంతో రామాయంపేట పట్టణ మండల మరియు ఫుట్బాల్ కు యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ విద్యార్థులు నేడు సుబ్రతో టోర్నమెంట్ కు తరలి వెళ్లారు హెచ్జీఎఫ్ సెక్రెటరీ మరియు రామాయంపేట పాఠశాల పిడి నాగరాజు విద్యార్థులకు టీ షర్టు పంపించేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్ర తో ఫుట్బాల్ ఫుట్బాల్ టోర్నమెంట్ ఎంతో ప్రతిష్టమైనది అన్నారు విద్యార్థులకు ఈ సర్టిఫికెట్ ఫ్యూచర్ లో ఎంత ఎంతగానో ఉపకరిస్తుంది అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన టోర్నమెంట్ లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన కోరారు క్రమశిక్షణతో క్రీడాకారులు ముందుకెళ్లాలని ఫుట్బాల్ అనే క్రీడ శారీరకంగా మానసికంగా ఎంతో దృఢమైనది అన్నారు ఫుట్బాల్ క్రీడను రామాయంపేట మరి మెదక్ జిల్లాలో ముందుకు తీసుకు వెళ్లడానికి ఎంత ప్రయాస కైనా ఒడి కడతామని ఆయన అన్నారు శివ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోడినిటర్ కోచ్ సత్యనారాయణ మాట్లాడుతూ రామాయంపేట జిల్లాలో 50 ఏళ్ల చరిత్ర ఉందని ఎంతోమంది సీనియర్ క్రీడాకారులు ఉన్నారన్నారు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో కూడా క్రీడాకారులు ఈ మైదానం నుంచి ఆడడం జరిగిందన్నారు ముఖ్యంగా రామాయంపేట పాఠశాల పిడి మరియు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ అయినా నాగరాజు మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా ఫుట్బాల్ క్రీడాకారులకు అన్ని విధాల సహకరిస్తుండన్నారు హైదరాబాదు శుభ్రత ఫుట్బాల్ కి వెళ్లే విద్యార్థుల్లో కూడా నేడు 40 టీ షర్టు పంపించడం వారికి కావాల్సిన బస్సు సౌకర్యాన్ని అందజేసి వారిని పంపించడం ఎంత శ్రమకైనా ఆయన ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చంద్ర శేఖర్ బాలుర పాఠశాల ఫుట్బాల్ టీం కోచ్ కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఝరాసంఘం నుండి మేదపల్లి వెళ్ళే రోడ్ బాగు చేయాలి,

కొత్త రోడ్ వేయాలని
సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ఏఓ కి వినతి పత్రం



**జహీరాబాద్,ఆగష్టు 24( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంఘం నుండి మేదపల్లి వెళ్ళే రోడ్ బాగు చేయాలి, కొత్త రోడ్ వేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ఏఓ కి వినతి. ఝరాసంఘం నుండి మెదపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, తక్షణమే కొత్త రోడ్డు వేయాలని, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ఏఓ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డును కనీసం పట్టించుకున్న నాధుడు లేకపోవడం, అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డున ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నా పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఝరాసంఘం మండల నాయకులు సురేష్, ఇతరులు నరేష్, శ్రీకాంత్, బాల్ రాజ్, నజీర్, సాయి కిరణ్ గౌడ్, తదితరులున్నారు.

## క్రిస్టియన్, అల్లిపూర్ రోడ్, సైడ్ డ్రమ్స్ తక్షణమే నిర్మించాలి

ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా
సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్
సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ డి ఓ ఆఫీస్ ముందు ధర్నా, వినతి




**జహీరాబాద్, ఆగష్టు 24(ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, అల్లిపూర్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, తక్షణమే కొత్త రోడ్డు వేయాలని, సైడ్ డ్రెయిన్స్ నిర్మించాలని, విధి లైట్లు పడేలా చూడాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సంతకాల సేకరణ చేసిన సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డును కనీసం పట్టించుకున్న నాధుడు లేకపోవడం, అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డున ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్న పట్టించు కోకపోవడం ఏంటని ప్రశ్నించారు. సంతకాల సేకరించి అధికారులకు ప్రజాప్రతినిలకు వినతిపత్రం ఇస్తామని అయినా స్పందించ కుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు నరేష్ కిరణ్, జోనా నరేష్, శ్రీకాంత్, అనీల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రావణ సమాప్తి పూజలు



**జహీరాబాద్, ఆగష్టు 24(ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో భక్త మార్కండేశ్వర మందిరంలో శనివారం రోజు రాత్రి అంతయు మహేశ్వర భజన మండలి శ్రీ భక్త మార్కండేశ్వర భజన మండలి వారిచేభజన కార్యక్రమం ఉదయము 10 గంటలకు శ్రీ వేణుభట్ వేద పండితుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక అన్న పూజలను పండాల కృష్ణ సతీమణి సుప్రియ చేనిర్వ హించారు. శ్రీ భక్త మార్కండేశ్వర మహిళా మండలి భజన భక్తురాలు పిట్టల అనసూయ మరియు శ్రీ భక్త మార్కండేశ్వర భజన మండలి తబలిస్ట్ పెంటయ్యలను పద్మశాలి సంఘం వారు ఘనంగా సన్మా నించారు. తదుపరి మహా హారతి నిర్వహించి పద్మశాలి కులబాంధవులందరూ ఘనంగా జరుపు కున్నారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్ ,పద్మ రమేష్ ,కనుకుంట్ల నరసింహులు, ఒగ్గు విట్టల్ దోమల పండరి, కొడపాక నాగరాజు, ఇంజ మూరి మల్లేష్ ,గాజుల రామలింగం, పెగడ శ్రీనివాస్ గడ్డం పాండు, ఎన్నం ప్రకాష్, అరిగేఅంజన్న గుండ్ల మల్లయ్య ,గూడ జగన్, గుజ్జరి రాందాస్ సగ్గ విట్టల్ , సగ్గ శ్రీనివాస్ ,కర్దాస్ పవన్, కొప్పెర లక్ష్మణ్ మరియు కుల బాంధవులు మహిళలు ,పురుషులుఅందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి

: డాక్టర్ సాధియా సిమ్రాన్



**జహీరాబాద్, ఆగష్టు 24(ప్రజా జ్యోతి న్యూస్)** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నమమాత్ర మైన ధరకు వైద్య సేవలు చేసేందుకు పట్టణాన్ని కాదని తమ స్వగ్రామమైన శేకపూర్ గ్రామంలో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి తమ గ్రామ ప్రజలకు వైద్య పరిక్షాలతో పాటు వైద్యం చేస్తామని డాక్టర్ షేక్ సాధియా సిమ్రాన్ అన్నారు. ఆదివారం నాడు జహీరాబాద్ మండలంలోని శేకపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇసాక్ కుమార్తె డాక్టర్ నిషద్ ఆధ్వర్యంలో ఇషాక్ ఆసుపత్రిలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాధియా సిమ్రాన్ మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్నం దున ప్రజలు వర్షల్లో తడవకుండా జాగ్రత్తలు వహించాలని, రోజు విస్తున్న చల్లని గాలి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని, రోజు ఉదయం గోరువెచ్చని నీరు త్రాగలని, సమయానికి నిద్రపోయి రోజుకు కనీసం 6 నుంచి 8 గంటలు నిద్రపోవలని లేని ఏడల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని వైద్య సేవలను గ్రామస్తు లకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో సదర్ ఇసాక్ మియా, మొహమ్మద్ చష్మోద్దీన్, మెల్సాబ్, హాజీ మియా, మొహమ్మద్ హమేద్, పాష మియా, జావిద్ రేగుండా, అమెర్ రేగుండా, తదితరులు పాల్గొన్నారు.

# మన్సన్ పల్లి 189 సర్వే నెంబర్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు.










**విలాసవంతమైన ఫామ్ హౌస్,**
**బిల్డింగ్ నిర్మాణం.**
**3 నోటీసులు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి.**
**నిర్లక్ష్యంగా ఉన్న భూ యజమానులు.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ శివారులో 189 సర్వే నెంబర్లో గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండానే అగ్రికల్చర్ భూముల్లో నాన్ అగ్రికల్చర్ పనులు, విలాసవంతమైన ఫామ్ హౌస్, బిల్డింగ్,భారీ ప్రహరీ గోడ నిర్మించారు. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో వార్తాపత్రికలలో కథనాలు ప్రచురించడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన భూ నిర్వాహకులకు మూడు నోటీసులు జారీ చేశారు. అయినా సదరు నిర్వాహకులు స్పందించకపోవడంతో పంచాయతీ కార్యదర్శి గత తాసిల్దార్ కు పూర్తి నాలా కన్వర్షన్ లేకుండా అక్రమ నిర్మాణాల వివరాలు అందించారు. గత తాసిల్దార్ ఈ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేరు. సంబంధిత శాఖ రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి పూర్తి విచారణ చేపట్టి భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాసిల్దార్ వివరణ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు నిర్మించడం నేరం. ప్రభుత్వ భూమిలో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన వాటిపై విచారణ చేసి తొదరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము....... కొండాపూర్ తాసిల్దార్ బి అశోక్.

# పదలో అండగా నిలిచిన రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిషమ్మ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామానికి చెందిన కంకర బీరప్ప భార్య విట్టమ్మ (30) , గత సంవత్సరం నుండి అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుట పడలేదు. ఆదివారం రోజున ఆమె తుదిశ్వాస విడిచారు. మృతురాలికీ ముగ్గురు కూతుళ్ళు ,భర్త ఉన్నారు. ఈ విషయాన్ని యువ నాయకురాలు, రాజనరసింహ ఫౌండేషన్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారి కుమార్తె త్రిషమ్మ గారి దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన త్రిషమ్మ తక్షణ సహాయంగా రూ.15000 రూపాయలు అంత్యక్రియలకి అందజేశారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకర భరత్ భూషణ్, చీలపల్లి రవి శంకర్, భవాని అంజయ్య, కంకర చెన్నయ్య, కొటంగారి శంకరయ్య, గడ్డం రమేష్, కంకర మల్లేశం, కంకర గోపాల్, గడ్డం పండరి, కంకర విట్టల్, ఫీల్డ్ అసిస్టెంట్ కంకర బీరప్ప, మొగులయ్య, నాగరాజ్, కంకర శ్రీను, ప్రవీణ్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడికి ఘన నివాళి.





**అల్లాదుర్గం ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. అల్లాదుర్గం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు మజ్జిగ ఈశ్వరయ్య(96) శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆదివారం విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి ఆయనకు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన స్వతంత్ర సమరయోధుని అంతేమయాత్ర లో భారీ సంఖ్యలో వివిధ గ్రామాల ప్రజానీకం, నాయకులు పాల్గొన్నారు . సందర్భంగా ఆయన పార్థివ దేహం పై జాతీయ జెండాను ఉంచి తుది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ మాజీ ఎంపీపీ కాశీనాథ్, అల్లాదుర్గ అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, కాగితంపల్లి మాజీ సర్పంచ్ బేతయ్య, శివరాం రాథోడ్, వివిధ పార్టీ నాయకులు, పలువురు పాత్రికేయులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాచన్న స్వామి ఆలయంలో శ్రావణమాస లక్ష బిల్వార్చన కుంకుమార్చన కార్యక్రమం ముగింపు



**జహీరాబాద్, ఆగష్టు 24(ప్రజా జ్యోతి న్యూస్ )** శ్రీ రాచన్న స్వామి దేవస్థానం బడంపేట గ్రామం కోహిర్ మండలం సంగారెడ్డి జిల్లా ఈరోజు శ్రావణమాస లక్ష బిల్వార్చన మరియు కుంకు మార్చన కార్యక్రమం ముగింపు నిర్వహించడం జరిగింది మరియు మధ్యాహ్నాము శ్రీ రాచణ్ణ స్వామి భద్రకాళి భద్రకాళి దేవి కళ్యాణ మహోత్సవము నిర్వహించడం జరిగింది. అంగరంగ వైభవముగా ఈ యొక్క కార్యక్ర మాన్ని కార్యక్రమానికి కర్ణాటక మహారాష్ట్ర భక్తులే కాకుండా తెలంగాణ రాష్ట్ర భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవము మరియు బిల్వార్చన కార్యక్రమము దిగ్విజయంగా గావించి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప మరియు దేవాలయ కమిటీ సభ్యులు దయానంద్ పటేల్ శ్రీ పాల్ సరస్వతి గోపాల్ బసవరాజు మహేశ్వర స్వామి ఏర్పాట్లు గావించారు అర్చకులు, జగదీశ్వర్ స్వామి చెన్న వీరయ్య స్వామి బిచ్చయ్య స్వామి ఆలయ సిబ్బంది బసరా స్వామి భుజంగం విశ్వనాథం ఏర్పాట్లు గావించారు కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనిమి శెట్టి జయప్రకాష్ మరియు సంగారెడ్డి దంపతులు మరియు కార్య నిర్వహణ తరిద్రప్ప దంపతులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు భక్తులకు అన్నదానము మరియు తీర్థప్రసాదాలు వితరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమము శ్రావణమాసం నెల రోజులు నిర్వహించి ఈరోజు కళ్యాణము త్రిశూల స్నానము బిల్వార్చన ముగింపు చేయడం జరిగింది బిల్వపత్రాన్ని శ్రీశైల దేవస్థానంలో గల పాతాళ గంగలో నిమజ్జనం చేయడం ఈ సంవత్సరానికి 12 సంవత్సరంలో జరుగుతున్నది.

## అక్రమ నిర్మాణాలపై మండల, జిల్లా పంచాయతీ అధికారులు మౌనం.

పై అధికారుల పేరుతో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులు.
నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని అనుమతులు లేకుండా అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నోటీసులు జారీ చేసి పై అధికారుల పేర్లతో పంచాయతీ అధికారులు చేతులెత్తిస్తున్నారు. మండల అధికారుల ది అదే మాట జిల్లా అధికారుల ది అదే మాట అక్రమ నిర్మాణాలని తెలిసిన వాటిపై చర్యలు తీసుకోవడానికి పంచాయతీ అధికారులకు ఏం అడ్డంకులు వస్తున్నాయో తెలియని పరిస్థితి మునిదేవుని పల్లి, మారందాపూర్, మల్కాపూర్, గిర్మాపూర్ గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు, వెంచర్లు, ప్రహరీ గోడలు, ప్రభుత్వ భూములు కబ్జా, గ్రామానికి ఇవ్వాల్సిన 10 భూమి కూడా కబ్జా చేస్తున్న వివిధ వార్తాపత్రికల్లో వార్తలు ప్రచురించిన కేవలం నోటీసులు జారీచేసి జిల్లా అధికారులపై



మండలాధికారులు మండల అధికారులపై జిల్లా అధికారులు ఒకరిపై ఒకరు పై అధికారులకు నివేదిక ఇచ్చామంటూ చెబుతూ అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యమయ్యాయి. ఇకనైనా నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

సత్వర పరిష్కారానికే ప్రజా దర్బార్
మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
క్యాంపు కార్యాలయం లో ప్రజా దర్బార్ కు అపూర్వ స్పందన
తరలివచ్చిన ప్రజలు.. ఓపిగ్గా సమస్యలు విన్న ఎమ్మెల్యే

మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 24 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టినట్లు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయికి అందేలా కృషి చేస్తాన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని తెలిపారు.రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నా రు.ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుం టూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లోని సుమారు



నాలుగు వందల మందికి పైగా ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని తమ తమ సమస్యలపై విజ్ఞప్తులను తీసుకొచ్చి ఎమ్మెల్యే కు అందజేశారు.సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా మరిన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ ప్రజా దర్బార్ లో మున్సిపల్ మాజీ చేర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్ శ్రీనివాస్ చౌదరి, గంగాధర్ ఆంజనేయులు గౌడ్, లింగం, లక్ష్మీనారాయణ గౌడ్, క్రిష్ణ, లల్లూ, హరిత నర్సింగ్ రావ్, తహేర్,మహిపాల్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి సేవల చిరస్మరణీయం

-మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు24** స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో కిషన్ రెడ్డి ఆరవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వర్ధంతికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, చిలిపిచెడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డిలు స్మృతి వనంలో పూలమాలవేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ స్వర్గీయ కిషన్ రెడ్డి ప్రజలతో మమేకంగా ఉండి ప్రజల కోసం పనిచేస్తూ ఉండేవాడన్నారు. సిపిఐ పార్టీలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో పేదల పక్షాన పోరాడిన వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణుల కోసం తనవంతు కృషిగా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించింది కిషన్ రెడ్డి అని తెలిపారు. కిషన్ రెడ్డి చేసిన సేవలను




గుర్తు చేసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని కౌడిపల్లి భవన కార్మికులకు బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, చిన్నంరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బండారి గంగాధర్, కృష్ణ గౌడ్, చిరంజీవి, వెంకటేశం, శాకయ్య, మల్లేశం,వెంకటేశం గుప్తా తదితరులు ఉన్నారు.

## దుర్గ భవాని, వినాయక నవరాత్రి ఉత్సవాలకు 90 వేల రూపాయల విరాళం.

బిఆర్ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామలో ఏర్పాటు చేసే దుర్గాభవాని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలకు బీఆర్ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి తన భక్తితో ఉత్సవాల నిర్వహణకు 90 వేల రూపాయలను దుర్గా భవాని యువజన సంఘం సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా పండగ వాతావరణం లో జరుపుకోవాలని సంఘం సభ్యులకు సూచించారు.

## వినాయక చవితి అందరు పర్యావరణరహితంగా జరుపుకోవాలి.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేసుకువాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం హెల్పంగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అఖిల్ ఎమ్మెల్యే ను ఆదివారం కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు.పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నర్సింలు, గొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. .

## జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



**సిద్దిపేట, ఆగస్టు 24(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయింది జిల్లా అధ్యక్షులుగా మహిపాల్ రెడ్డి కార్యదర్శిగా కనకరాజు అసోసియేట్ అధ్యక్షుడిగా నాగేందర్ కోశాధికారిగా జహంగీర్లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు యాదగిరి పరమేశ్వర్ కార్యదర్శి కోమాండ్ల విక్రమ్ రెడ్డి లో మాట్లాడుతూ కష్టపడి పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించేందుకు అసోసియేషన్ సిద్ధంగా ఉంటుందన్నారు క్రమశిక్షణ నిబద్ధత ఉద్యోగులకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవో ప్రతినిధులు మొండయ్య మఠం శశిధర్ చెవిటి సుమన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

**రాయికోడ్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఇందూర్ గ్రామం లో ఉన్న శ్రీ సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లికార్జున స్వామి వారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన పాదపూజ, తులాభారం మరియు డోలారోహణం కార్యక్రమం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.మహాత్మా బసవేశ్వరుడు బోధించిన బోధనలు అందరికి ఆదర్శమన్నారు .గురుతత్వం , మానవత్వం , దయాగుణాన్ని , కష్టించే తత్వాన్ని నేటి సమాజం పెంపొందించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపునిచ్చారు. ఆశ్రమం కు తరలివచ్చిన భక్తులతో మంత్రి ఆప్యాయంగా పలుకరించారు .ఆశ్రమ పీఠాదిపతి శ్రీ సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లికార్జున స్వామి వారకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం , సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అనుకోని ఉన్న గ్రామాలను అనుసంధానం చేస్తూ హాస్నాబాద్ నుండి ఇందూరు, కర్చల్ గ్రామాల మీదుగా 6 కోట్ల రూపాయలతో 4.5 కిలోమీటర్ల మేరా నిర్మిస్తున్న రోడ్డు , బ్రిడ్జి పనులను పరిశీలించారు . వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలతో ముఖాముఖీ గా మాట్లాడారు. పేరుపేరునా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలు ను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు



రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్రామ మాజీ ఎంపిటిసి మహంకాళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్, భీమన్న, మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి, మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల యువ నాయకులు బాబా గౌడ్, శివకుమార్, మాజీ ఎంపిటిసి గాజుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం





**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 24 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న "జనహిత పాదయాత్ర"కు ముఖ్య అతిథులుగా విచేస్తున్న ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కు, టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బెజ్జంకి క్రాసింగ్ వద్ద కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛమును అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఎస్ఎల్ఎన్ గౌడ్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు బండారి రమేష్, మానకొండూరు మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనోవేదనతో యువకుడు ఆత్మహత్య

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 24 :** నిత్యం అందరితో కలుపుగోలుగా ఉండే యువకుడు ఉద్యోగం రాలేదని మనోవేదన చెంది, గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన బాణాల రఘు (22) ఐటిఐ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. ప్రయత్నంలో ఉద్యోగం రాకపోవడంతో తీవ్రంగా బాధ పడి, క్షణికావేశంతో గురువారం తమ వ్యవసాయ



భూమి వద్ద గడ్డి మందు సేవించి, తండ్రి బాణాల స్వామి కి ఫోన్ చేసి తెలిపాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి తండ్రి బాణాల స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

## విగ్రహం ఆవిష్కరించిన మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్





**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 24** మండల పరిధిలోని గోనెపల్లి గ్రామంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. లండన్ లోని కేమ్ బ్రిడ్జి యూనివర్సిటీలో పాపన్న పోరాట చరిత్రను అధ్యయనం చేసి గొప్ప పుస్తకాన్ని లిఖించారన్నారు. విక్టోరియా మ్యూజియంలో సర్వాయి పాపన్న రాతి విగ్రహాన్ని కట్టించారన్నారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి గీత కార్మికుల సంక్షేమం, కృషి చేసిందన్నారు. మద్యం షాపుల దరఖాస్తు ఫీజును రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు పెంచారని, గీత కార్మికులకు మద్యం షాపులలో ఇస్తామన్న 25 శాతం రిజర్వేషన్లను జీఓలో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో అన్ని కులసంఘాలకు విలువైన భవనాలు నిర్మించి ఇచ్చామని, కుల వృత్తులకు కేసీఆర్ హయాంలో ప్రాధాన్యత దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు కామునిశ్రీనివాస్ మాజీసర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, మాజీ సర్పంచ్ స్వరూప ఎల్లాగౌడ్, మాజీ ఎంపీటిసి బండి పద్మ మల్లేశం గౌడ్, గౌడ సంఘం సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు








**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 24 :** సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్ బి అనురాధ ఆదేశాల మేరకు మండలంలోని యువకులకు, మహిళలకు క్రికెట్, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావం పై అవగాహన కల్పించడంలో భాగంగా "సే నో టూ డ్రగ్స్"అనే సందేశంతో మండలంలోని ప్రతి గ్రామం నుండి క్రికెట్, వాలీబాల్ టీం లని ఆహ్వానించి టోర్నమెంట్ ను నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే ముగ్గుల పోటీలను కూడా నిర్వహింస్తామని, క్రికెట్ టోర్నమెంట్ కి ఆర్గనైజర్ గా కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహరిస్తారని తెలిపారు. మండల ప్రజలు పోటీలలో పాల్గొని, ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.

# అస్తమించిన ఎర్రని సూరీడు సురవరంకు ఘన నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 24 :** సీపీఐ అగ్రనేత, కమ్యూనిస్టు పార్టీ యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశానికే తీరని లోటని జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు పోతురెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఇటీవల మరణించిన సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి, సీపీఐ సంగెం మధు మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఘనత ఆయనది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పందుగ పర్శరాములు, గ్రామ శాఖ కార్యదర్శి బాలమల్లు, పొట్లపెల్లి బాబు, మల్లారెడ్డి, రాములు, అలీ, ప్రజా సంఘాల నాయకులు మహేష్, రొడ్డ చరణ్, ప్రభాకర్, రమేష్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొద్దు నిద్రలో ప్రభుత్వం






- దెంగ్యూ మరణాలు ప్రభుత్వ హత్యలే
- పారిశుద్ధ్యం పట్టించుకోని సీఎం
- గ్రామాల్లో యూరియా నిల్ మద్యం ఫుల్
- ప్రజలు విద్యార్థులు రోగాల బారిన పడ్డారు
- బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు
- తిమ్మాపూర్ లో మృతుల పరామర్శ

**జగదేవపూర్: ఆగస్టు 24(ప్రజాజ్యోతి)** పల్లెల్లో ప్రజలు, గురుకులాలో విద్యార్థులు వ్యాధుల బారిన పడ్డ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని, తిమ్మాపూర్ లో డెంగ్యూ మరణాలు ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మండి పడ్డారు. జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంతం మహేష్, విద్యార్థి శ్రావణ్ డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. ఆదివారం తిమ్మాపూర్ గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. విద్యార్థి శ్రావణ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని ఆరోపించారు.గ్రామ పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి , ట్రాక్టరులో డీజిల్ పోయడానికి డబ్బులు లేవని, చెత్త సేకరణకు దిక్కు లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పారిశుద్ధ్యంపై సమీక్ష చేయలేదని, విష జ్వరాలతో ప్రజలు అప్పుల పాలు అవుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ దవఖానలపై ప్రజలకు నమ్మకం పోయిందని, ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లి ప్రజలు డబ్బులతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని విమర్శించారు. గ్రామ కార్యదర్శిలు అప్పులు చేసి సమ్మె ప్రకటించే పరిస్థితి వచ్చిందని, కనీసం గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పారిశుద్ధ్యం పట్టించుకోకపోవడం వల్ల పల్లెలన్ని మంచన పడుతున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేత లు తక్కువ అని, విష జ్వరాలు విజృంభిస్తున్న పారిశుద్ధ్యం పట్ల సమీక్ష నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల నిర్వహణపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని సవాల్ చేశారు. రాష్ట్రంలో ఇంటలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. పాలన మరిచి ప్రతిపక్షాలపై కుట్రలు, కేసీఆర్ ను ఇబ్బందులు పెట్టడమే సీఎం లక్ష్యం పెట్టుకుందని ఎద్దేవా చేశారు. బస్తా యూరియా కోసం రైతులు జాగారం చేయాల్స వస్తుందని ఆరోపించారు. తులం బంగారం దేవుడెరుగు కానీ యూరియా బస్తాలే బంగారం అయ్యాయని చెప్పారు. సీఎం పాలన రైతులకు కాలరాత్రులకు మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చి నిల్వ చేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు వేల మెట్రిక్ టన్నులు కూడా రాలేదని మండిపడ్డారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఊరికి లారీలు వచ్చేవని, రైతులకు అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో దోమలు రాకుండా రాష్ట్రమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూడా సీఎం రేవంత్ రెడ్డికి తిట్లు తప్ప పరిపాలన చాతకావడం లేదని చెబుతున్నారని అన్నారు . సీఎం తిట్లు బంధు చేసి పాలనపై దృష్టి పెట్టుమని లేకపోతే జనాలు తిరగ బడుతారని చెప్పారు. బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కింద వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గజ్వేల్ ఇన్ ఛార్జ్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మదాసు శ్రీనివాస్, మాజీ ఎంపిపి బాలేషం గౌడ్, బిఆర్ఎస్ నేతలు దేవి రవీందర్, ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగరాజు, బాలకిషన్, భూమయ్య, లక్ష్మణ్, సుమన్, సత్యం, కుమార్, మల్లేశం, సంతోష్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి పరామర్శ



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 24 :** మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం రోజున టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు, కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ లోని నివాసంలో పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్



**హుస్నాబాద్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డిని తీసివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమతుల్యం గురించి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. పరిశు భ్రత పచ్చదనం గురించి స్టేషన్ ఆవరణ పరిధిలో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం వెళ్లేంతవరకు ఈ కార్యక్రమం అప్పుడప్పుడు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త

**తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు**
**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు**
**సంఘటన స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి**

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు

# స్వచ్ఛత చర్యలు చేపట్టాలి





-ఆర్ఎంపి, పిఎంపిల క్లినికులు సీజ్ చేయాలి
-కలెక్టర్ హైమావతి
-తిమ్మాపూర్ ను సందర్శించిన కలెక్టర్
-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-గ్రామాలలో ఫీవర్ సర్వే, డెంగీ పరీక్షలు నిర్వహించాలి
-తిమ్మాపూర్ ఆర్.ఎం.పి వైద్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**జగదేవపూర్: ఆగష్టు 24(ప్రజాజ్యోతి)** గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపిల క్లినికులను సీజ్ చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్, వైద్య, గ్రామపంచాయతీ ఇతర అధికారులతో కలిసి డెంగీ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. గ్రామాలలో రివర్స్ సర్వే, డెంగీ పరీక్షలు నిర్వహించాలని, ఇలాంటి లక్షణాలు ఉన్న ఫీవర్ సర్వే, డెంగీ పరీక్షల నిర్వహించి వెంటనే టి హబ్బు కు పంపించి రిజల్ట్ తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఇండ్లలో నీటినిల్లు ఉండకుండా బయట చెత్తాచెదారం, టైర్లు ఇతర ప్రాంతాలు నీరు చేరి దోమలు వ్యాపించి రోగాల బారిన పడకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో అసాధారణ వైద్యం చేస్తున్న ఆర్.ఎం.పి రమేష్ క్లినిక్ సీజ్ చేయాలని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని హెచ్ఓకు ఆదేశించారు. డెంగీ బారినపడి మృతి చెందిన శ్రావణ్, మహేష్ ఇతర కుటుంబ సభ్యులకు ఎలాంటి సిస్టమ్స్ ఉన్న వైద్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించాలని సూచించారు. గ్రామాలలో డెంగీ లక్షణాలు ఉండి ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న వారిని సైతం ఎల్లప్పుడూ మానిటరింగ్ చేయాలని వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు తెలిపారు. రోడ్ల వెంబడి వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలను క్లీన్ చేయాలని పాటించాలని బ్లీచింగ్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రతి ఇంట్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా నీటినిల్వలు ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. వైరల్ ఫీవర్ వ్యాపిస్తే ఆర్ఎంపీల వద్దకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, జిల్లా మెడికల్ వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్, ఎంపీడీవో రాంరెడ్డి, ఆర్ ఐ ఫహద్ ఉన్నారు.

## అమ్మాయి కోసం గొడవ..!

## కత్తులు, కొడవళ్ళతో యువకులు హల్చల్..

మహబూబాబాద్ పట్టణంలో యువకులు కత్తులు, కొడవళ్ళతో హల్చల్ చేశారు. అమ్మాయి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులు, కొడవళ్ళతో దాడికి దిగేవరకు వెళ్ళింది. ఆదివారం ( ఆగస్టు 24 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన ఒక వర్గం యువకులు మహబూబాబాద్ పట్టణానికి చెందిన మరో వర్గం యువకులపై కత్తులతో దాడికి పాల్పడ్డారు.ప్రియురాలి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులతో దాడికి దిగే స్థాయికి వెళ్ళింది. ఇరువర్గాల యువకులు ఒకరిపై ఒకరు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్థానికులు అడ్డుకోవడంతో ఒక వర్గం యువకులు కారులోనే కత్తులు వదిలేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. పరారీలో ఉన్న బ్యాచ్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. యువకుల మధ్య ఘర్షణకు కారణమైన అమ్మాయి ఎవరు?, గొడవకు గల కారణాలేంటి వంటి వివరాలపై ఆరా తీస్తున్నారు పోలీసులు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి

**పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాల్ రెడ్డి**

**ఘట్కేసర్ :** బ్రహ్మకుమారి సోషల్ సర్వీసింగ్ యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే విశ్వ సౌభ్రాతృత్వ దినోత్సవం సెకండ్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ దాది ప్రకాష్ మని స్మృతి ద్వితీయ సంవత్సరం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ టౌన్షిప్ బ్లాక్ ఏ, బి 10 ఫ్లాట్ లో నిర్వహించారు, లైన్స్ క్లబ్ మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఈ క్యాంపు నిర్వహించారు, ఈ సందర్భంగా మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి మనిషి ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లు అవుతారని, ఈ క్యాంపు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించబడు తుందన్నారు, ఇప్పటివరకు దాదాపు వంద మంది పైగా

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

ర్యాగింగ్ మన సంస్కృతి కాదు, ఇలాంటి విష సంస్కృతికి ఎవరూ పాల్పడవద్దు
తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు
ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు
ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్ట్ 1997 నుండి అమల్లోకి వచ్చింది




పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ మేడమ్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకు గాను 24గంటల హెల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలిం చగలుతామని పోలీస్ కమిషనర్ మేడమ్ తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థిని ఎవరైనా అవహేళన చేసిన అవమానంగా మాట్లాడిన ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.